నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 11, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతాం

-ఉప ముఖ్యమంత్రి భట్టి,మంత్రులు పొంగులేటి, తుమ్మల



ఖమ్మం,(సూర్య బ్యూరో) ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర మంత్రులు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయం, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ఆదివారం జిల్లాలో పర్యటించారు.

## మహాలక్ష్మి పథకం లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన మంత్రులు భట్టి,పొంగులేటి, తుమ్మల





ఖమ్మం,(సూర్య బ్యూరో) ఖమ్మం పాత బస్టాండ్లో మహాలక్ష్మి పథకం లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ బస్సును రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు.

## అభివృద్ధిలో "తగ్గేదేలే"

- కాంగ్రెస్ మాటంటే మాటే..
- 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతాం.
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం.
- ఎమ్మెల్యే మట్టా రాగామయి దయానంద్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే కచ్చితంగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ మాటంటే మాటేనని మాట నిలబెట్టుకుని తీరుతుందని ఎమ్మెల్యే మట్ట రాగమయి అన్నారు.

## సంపద సృష్టిస్తాం.. ప్రజలకు పంచుతాం..

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- గోదావరి జలాలతో ప్రజల కాళ్లు కడుగుతాం
- ప్రజలు తల ఎత్తుకునే పనులే చేస్తాం
- వ్యవసాయ చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల
- తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకున్నారు
- దోచుకున్న సొమ్ము రికవరీ చేయిస్తాం
- రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేశాం
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి
- జిల్లాలో తొలిసారిగా ముగ్గురు మంత్రుల పర్యటన
- జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం ఖమ్మం వరకు ర్యాలీ




ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు మమ్మల్ని గెలిపించారని , ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం కొనసాగుతుందని ఇచ్చిన మాటను 100 రోజుల్లో నిలుపుకుంటామని, పదవి ప్రమాణం చేపట్టి రెండు రోజుల వ్యవధిలోనే రెండు గ్యాలరీ పథకాలను అమలు చేసి చూపించమని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

# సంపద సృష్టిస్తాం.. ప్రజలకు పంచుతాం..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తామని, ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని, రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని, సృష్టించిన సంపద ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలకు 2 గ్యారెంటీలు అమలు చేసి చూపించామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో



ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్టుగా అమల్లోకి తెచ్చామని, అత్యంత ముఖ్యమైన ఆరోగ్య శ్రీ పథకంలో పది లక్షలకు వైద్య సదుపాయం కల్పిస్తూ ఆ పథకాన్ని ప్రజల ముంగిటకు తీసుకొచ్చామని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజలు తల ఎత్తుకునే పనులే చేస్తానే తప్ప, తల దించుకునే పనులు కాంగ్రెస్ పార్టీ చేయదని అన్నారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో వ్యవసాయ శాఖ మంత్రిగా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలతో ప్రజల కాళ్లు కడుగుతామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని దీనిని చూసి ఓర్వలేని కొందరు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంత కష్టమైనా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజల సొమ్మును కొల్లగొట్టి దోచుకుందని, దోచుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం రికవరీ చేస్తుందని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు అజ్ఞానులుగా మాట్లాడుతున్నారని, తమ అధికారంలోకి వచ్చి రెండు రోజులు కాకమునుపే ఇచ్చిన హామీలు అమలు చేయాలని పేర్కొనడం హాస్యస్పదమని, ఆయనకి కాస్త జ్ఞానం ఉండాలని దిగబట్టారు. తెలంగాణలో ప్రజల సొమ్మును దోచుకునే కాకుండా అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు సహించే పరిస్థితుల్లో లేరని, కాస్త ఓపిక ఉండాలని సూరకలు వేశారు. తమ అధికారంలోకి వచ్చాక రెండు రోజుల వ్యవధిలోనే ఆరు గ్యారంటీ పథకాలకు రెండు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపించామని తెలిపారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని మాజీ మంత్రి హరీష్ రావును ఉద్దేశించి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు వారి సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ముగ్గురు మంత్రులు పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఖమ్మం జిల్లాల్లో పర్యటించారు. జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం నుంచి ఖమ్మం మీదుగా భద్రాచలం వరకు ర్యాలీ కొనసాగింది. తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ముగ్గురు మంత్రులకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అడుగు అడుగున నీరాజనాలు పలికారు. జిల్లాలో ఒక పండగ వాతావరణం తలపించే విధంగా వీరి పర్యటన కొనసాగింది. ముగ్గురు మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

## మహాలక్ష్మి.పథకం లో మహిళలలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన మంత్రులు భట్టి,పొంగులేటి, తుమ్మల





పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తామని ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని, రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని ఆయన తెలిపారు. సంపద సృష్టి%శీ%చి, ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో అధికారులకు వచ్చిన రెండు రోజుల్లోనే 2 గ్యారెంటీలు అమలు చేసి చూపించామన్నారు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్టుగా తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్న దానికి మీరే సాక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు కంకణ భద్దులమై పనిచేస్తామన్నారు. కొలువులు, ఇండ్లు, నీటి పారుదల, ఇంటి స్థలాలు, పోడు భూముల సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిన దుస్థితి ఇక ఉండదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న 6 గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను రెండు రోజుల్లోనే అమలు చేశామని, మిగతా గ్యారంటీలు త్వరలోనే కార్యరూపం దాల్చుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, 6 గ్యారంటీల ద్వారా ప్రజలకు ఇచ్చిన భరోసాలో రెండు రోజుల్లోనే 2 గ్యారంటీలను అమలు చేశామన్నారు. శనివారం నుండి ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామనన్నారు. నిరుపేదల ఆరోగ్య రక్షణకు, రూ. 5 లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ ని రూ. 10 లక్షలకు పెంచుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, టీఎస్ ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, డిఆర్డీవో విద్యాచందన, డిడబ్ల్యుఓ సుమ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ లను ఖచ్చితంగా అమలు చేసి తీరుతాం



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముగ్గురు కీలక నేతలు మంత్రుల హోదాలో తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చి కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని పది లక్షలకు పెంచుతూ విడుదల చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లోనే ఇచ్చిన 6 గ్యారంటీల్లో 2 గ్యారంటీలను అమలుచేశామన్నారు. అంతకుముందు మంత్రుల ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం సమీపంలోని టోల్గేట్ వద్ద భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రులు నాయకన్ గూడెం బస్టాండ్ సెంటర్లోని జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ బి. మాలతి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతాం.

### అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం....ఎమ్మెల్యే మట్టా రాగామయి దయానంద్



ముగ్గురు మంత్రుల నాయకత్వంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఎమ్మెల్యే మట్ట అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాఘమయి దయానంద్ సత్తుపల్లి నుండి కల్లూరు వరకు ఆర్టీసీ బస్సులో భర్త డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి ప్రయాణించారు. తెలంగాణ నూతన ప్రభుత్వం ఎలక్షన్ హామీల్లో భాగంగా 6 గ్యారంటీల్లోని మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని శనివారం ప్రారంభించగా ఆదివారం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ సత్తుపల్లి నుండి కల్లూరు వరకు మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి ఈ పథకం గురించి మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ వియ్యం బంజర బస్టాండ్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా వియ్యం బంజర బస్టాండ్ లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన రెండు రోజుల్లోనే 6 గ్యారంటీలో రెండు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసి మహిళల అభ్యుదయానికి పాటుపడుతుందని అన్నారు. తనకు అండగా ఉండి తనను నమ్మి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యే రాఘమయ కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీవాసరెడ్డి, బొర్రా కోటేశ్వరావు,గూడూరు మాధవరెడ్డి, ఏసీపీ రామానుజం, నారాయణ వరపు శ్రీనివాసరావు, వంగా దామోదర్, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఈడ కమలాకర్, వంగా ఝాన్సీ నిరంజన్, వంగా విజయకుమారి, పిల్లి నవజీవన్, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మాలోత్ రాధకృష్ణ, పంది వెంకటేశ్వరావు, దొంతు మాధవ, పంతంగి వెంకటేశ్వరావు, మల్లెల రాజా, కావిటి శ్రీను, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు మందుల పంపిణీ

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)



సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచంద్ర, డాక్టర్ నారాయణమూర్తిలు చిన్నారులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియాతో బాదపడుతున్న చిన్నారుల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ గత 14 సంవత్సరాలుగా ఉచితంగా రక్తాన్ని, మందులను అందించడంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు. చిన్నారులు, తల్లిదండ్రులు సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులను వినియోగించాలని సూచించారు. చిన్నారులకు రక్తం కొరత ఏర్పడడంతో సంస్థ ఆధ్వర్యంలో రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డెకేర్ సెంటర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నారుల బంధువులు, కుటుంబ సభ్యులు రక్తదానం చేసి, దాతలు ముందుకొచ్చి తమ పిల్లలకు రక్తదానం చేయాలని కోరారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్‌గార్గె జన్మదిన వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రొద్దుటూరి ఉదయ్‌భాస్కర్, నెల్లూరి ఉపేందర్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఇరుముడి కార్యక్రమం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలంలోని వివిధ గ్రామాలలో అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని కొత్తకొత్తూరు లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో ఆదివారం ఇరుముడి కార్యక్రమం వైభోపేతంగా నిర్వహించారు. విజయవాడ కు చెందిన ప్రధాన గురుస్వామి రాజా గురుస్వామి మాలధారణ భక్తులకు ఇరుముడి కట్టారు. 40 రోజుల పాటు నిష్ట నియమాలతో పూజలు చేసి ఇరుముడి కట్టించుకుని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కు బయులుదేరారు. తొలుత పడిపూజ కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గొరెంట్ల నరసింహారావు స్వామి. మాదాసు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వాసవి భవన్ లో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పావులూరి వెంకటేశ్వరరావు. చట్టు ధనమూర్తి,కొమ్మూరి నరేష్, విజయ్ ,పసుపులేటి సెదులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికీ.. సిపిఐ ఘన స్వాగతం

## – పుష్పగుచ్చాన్నిచ్చి శుభాకాంక్షలు తెలిపిన దండి సురేష్, మొహమ్మద్ మౌలానా



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రెవిన్యూ,సమాచార , గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆదివారం ఘన స్వాగతం లభించింది. మంత్రి హెూదాలో తొలిసారి ఇక్కడికి వచ్చిన ఆయనకు ఎర్రజెండాల రెపరెపల నడుమ సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కాన్వాయ్ లో ఉన్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి నాయక్, పగిళ్ల వీరభద్రం, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎడ్లపల్లి శంకరయ్య, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఆరెంపుల సతీష్, సిపిఐ మండల సమితి సభ్యులు పాసంగుల చంద్రావు( సొసైటీ డైరెక్టర్), లింగా వెంకటనారాయణ, మామిడి శంకర్ రెడ్డి , వెంపటి సురేందర్ ,పెండ్లి నర్సిరెడ్డి, దండి రంగారావు, వెన్నం భాస్కరరావు, రాయల అప్పయ్య మేళ్లచెరువు రవి ,కొనకటి కృష్ణారెడ్డి , గూడ బాబు రెడ్డి, సర్పంచ్ బండి ఉపేందర్, ఎంపీటీసీ బానోతు రామ్మూర్తి, యువజన సంఘం సభ్యులు వెంపటి రాము, మేళ్లచెరువు రాజేష్ ,ఏపూరి పెద్ద గోపి, చిన్న గోపి, మామిడాల కిరణ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో వృద్ధుడు మృతి (78)

కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (10) :



మండల పరిధిలోని తాళ్లూరువెంకటాపురం గ్రామానికి చెందిన మోదుగు దేవదనం ఆదివారం తెల్లారుజామున గుండె పోటు తో మృతి చెందాడు. ఇతనికి బార్య మరియమ్మ కుమారులు ఇద్దరు, కుమార్తెలు ముగ్గురు ఉన్నారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి నూతన శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చరవాణి ద్వారా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు కూడా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

# మంత్రులకు ఘనస్వాగతం

## –శెట్టిపల్లి బాగున్నారా! భట్టి పలకరింపు

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):



మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో మంత్రులకు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడి, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తో పాటు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మొదటిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేశారు. అక్కడనుండి భద్రాచలం రామాలయాన్ని దర్శించుకు నేందుకు వెళుతున్న మంత్రులు, ఎమ్మెల్యే ను గార్ల ఓడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భట్టి విక్రమార్క శెట్టిపల్లి వెంకటేశ్వరరావును ఎలా ఉన్నావు అంటూ ఆప్యాయతగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుక్యాలాలు నాయక్, ఎంపీపీ అరేం వరలక్ష్మి,ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, షేక్ గాలిబ్, శెట్టిపల్లి నరేష్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చందమామ నరసింహారావు, ముక్తి లక్ష్మీనారాయణ, ఆరం సుహాసిని, బండ్ల విజయ కుమారి, ఉప్పర్ల ఆనంద్ ప్రసాద్, వీరు నాయక్, వరశంకర్ ప్రసాద్, మానకొండ శ్రీనివాసరావు, శ్రీలంకి వెంకటేశ్వర్లు, కూరాకుల రమేష్, సయ్యద్ సుభాని, మజీద్ ఖాన్, భూక్య ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసిన

## – ఏదునూరిశ్రీను





వైరాసూర్యమేజర్ న్యూస్:

వైరా శాసనసభ్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం మొట్ట మొదటిసారిగా వైరా విచ్చేసిన రామదాసు నాయక్ గారికి స్వాగతం పలుకుతున్న ఏదునూరిశ్రీను. కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, మల్లు రామకృష్ణ, నంద్రు గోపి తదితరులు.

# ఉమ్మడి జిల్లాల మంత్రులు,ఎమ్మెల్యేలకు ఘన సన్మానం

**- మంత్రులు బట్టి, తుమ్మల, శ్రీనివాసరెడ్డి ఉత్తేజ పూరిత ఉపన్యాసం.**







పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)-ఇటీవల శాసనసభ్యులుగా, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా అనంతరం మొట్టమొదటిసారి ఉమ్మడి జిల్లాలకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి, ఇల్లందు, అశ్వరావుపేట, పినపాక, వైరా ఎమ్మెల్యే లకు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఆదివారం పాల్వంచలోని సుగుణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వేలాదిమంది మిత్రపక్షాల కార్యకర్తలు కదలిరాగా మంత్రులకు ఉప ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యేలకు ఘనమైన సన్మానం జరిగింది. డిప్యూటీ సీఎం గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన భట్టి విక్రమార్క మల్లు , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు జిల్లాలో అడుగడుగున కాంగ్రెస్, సిపిఐ, తెలుగుదేశం, వైయస్సార్ టిపి శ్రేణులు భారీ గజ మాలలతో ఘనంగా స్వాగతం పలికారు.కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండల కేంద్రంలో శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. పట్టు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఈ సందర్భంగా మిత్రపక్షాల శ్రేణులు మంత్రులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిత్రపక్షాల శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగించారు.ఎన్ని ఆర్థిక సవాళ్లు వచ్చినా అధిగమించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన మాటను తప్పదని, ఎప్పుడు వెనక్కి తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ఇంటింటికి వెళ్లి ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేసిందని ప్రజలకు వివరించారు,మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే గ్యారంటీని నెరవేర్చామని, ఆరోగ్య తెలంగాణగా ఉండాలని ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ 10 లక్షలకు పెంచుతూ రెండో గారంటీని అమలు చేశామన్నారు.మిగతా నాలుగు గ్యారెంటీలు కూడా 100 రోజుల లోపు అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ప్రజల ప్రభుత్వం తెచ్చుకున్నారని, దశాబ్ద కాలం ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కెసిఆర్ ప్రజల సంపదను దోపిడీ చేశారన్నారు.ప్రజల సంపదను బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు లూటీ చేయడంతో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విసిగి వేసారి పోయిన ప్రజలు మార్పును కోరుకున్నారని, ప్రజలు మార్పు కోరుకోవడం వల్లే ఖమ్మం జిల్లాలో ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించారన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వ హాయాం లోనే బహుళార్ధ సాధక ప్రాజెక్టులు, పరిశ్రమలు వచ్చి ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందని, గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని ఎన్నికల పొత్తులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం మిత్రపక్షమైన సిపిఐ అభ్యర్థిని నిలబెట్టడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే పార్టీకి ద్రోహం చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వల్ల గెలిపించిన కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారన్నారు.పార్టీకి ద్రోహం చేసి బిఆర్ఎస్ లోకి వెళ్లిన ద్రోహిని ఓడించాలని కసితో పనిచేసి సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలిపించిన పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని ప్రజలను పీడించాలనే మనస్తత్వం ఉన్న వ్యక్తి సాంబశివరావు కాదని . కొత్తగూడెంలో కూనంనేని సాంబశివరావును గెలిపించుకోవడం వల్ల ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు.ప్రజలు కోరుకున్న మార్పుకు అనుగుణంగా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ముగ్గురు మంత్రులం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీనిచ్చారు.

## మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని భద్రాచలం బస్టాండ్‌లో శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ తో కలసి జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుత, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఎటువంటి బస్సు చార్జీలు లేకుండ ఉచితముగానే బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ పథకం డిసెంబర్ 9వ తేదీ నుంచే అమలోకి వచ్చిందని, కనుక విద్యార్థులు, మహిళలు, మహిళా ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లు , పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులలో ఉచితంగా ప్రయాణించ దానికి అవకాశం కలిపిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత ప్రయాణాలకు ఏదో ఒక ప్రూఫ్,ఆధార్ కార్డును ప్రయాణంలో ఆర్టీసీ సిబ్బందికి చూపించాలని ఆయన తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఎటువంటి రుసుం తీసుకోకుండా ఉచిత రవాణా సౌకర్యం ప్రకటించడం పట్ల మహిళలు హర్ష వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబాసప్తశతి ఆవిష్కరణ



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) -అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబాసప్తశతి గ్రంధం(తృతీయ ప్రచురణ) హైదరాబాద్ లోని విశ్వబ్రాహ్మణ ధర్మపీఠంలో ఆవిష్కరించబడింది. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాపతి బ్రహ్మశ్రీ డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్(తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్) అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణసభలో సనాతన సాహితి,హైదరాబాద్ వారు ముద్రించిన శతకసాహిత్యంలో మణిపూస, నాగరఖండం అనే రెండు గ్రంధాలను అవిష్కరించారు. ఈ రచనల గురించి సాహితీ ఘనాపాటి, మహామహోపాధ్యాయ, రాష్ట్రపతి సన్మాన విభూషిత బ్రహ్మశ్రీ పెదపాటి నాగేశ్వరరావు, ద్రవిడ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ పులికొండ సుబ్బాచారి, పండితులు బ్రహ్మశ్రీ ఎర్రోజు లక్ష్మణాచార్యులు వివరించారు. ఈ సందర్భంగా సభాపతి డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్ మాట్లాడుతూ బ్రహంగారు వ్రాసిన కాళికాంబాసప్తశతి పై వచ్చిన పరిశోధనా గ్రంధాల్లో ప్రభాకరాచార్యులు పరిశోధన అద్భుత రచన అని కాళికాంబాసప్తశతి పద్యాలపై విస్తృత పరిశోధన గావించారని ఇంకా మరిన్ని పరిశోధనలు ఈ పద్యాలపై రావాలని ఆకాంక్షించారు. సనాతన సాహితి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పులుకూరి చంద్రప్రకాశరావు, గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు మాట్లాడుతూ బ్రహ్మంగారి సాహిత్యంపై, విశ్వకర్మల సాహిత్యంపై వచ్చిన రచనలు ముద్రించడం సనాతనసాహితి కర్తవ్యమని, మరిన్ని గ్రంధాలను ముద్రించడానికి సిద్ధంగా ఉన్నదని ఈ అవకాశాన్ని కల్పించిన రచయితలకు ధన్యవాదాలని అన్నారు. అనంతరం ప్రభాకరాచార్యులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ కొల్లోజు కనకాచార్యులు, బ్రహ్మశ్రీ నూతలపాటి వెంకటరత్నశర్మ, మండలోజు వీరబ్రహ్మేంద్రాచార్య, సనాతనసాహితి నిర్వాహకులు, కాశీపత్యవధానపీఠం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## భట్టి, పొంగులేటి, తుమ్మలకు ఘన స్వాగతం పలికిన కొత్వాల

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )- కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాల విజయోత్సవాల్లో భాగంగా పాల్వంచ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లను, ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యే లకు డిసిఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆదివారం పాల్వంచ సుగుణ గార్డెన్స్ లో నిర్వహించిన విజయోత్సవ సభకు వచ్చిన మంత్రులకు, ఎమ్మెల్యే లకు కొత్వాల తోపాటు మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, పిట్టల రామారావు, కందుకూరి రాము, భట్టు మురళి, ఉపేందర్ నాయక్, పాబోలు నాగేశ్వరరావు, యర్రంశెట్టి మధు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, హెచ్ మధు, నాగిరెడ్డి, బై శ్రీను, ఆవుల మధు, చెన్నూరి రాము, తదితరులు స్వాగతంపలికారు.



# మీచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




**-నేడు తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి**

**-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - మీచాంగ్ తుపాను కారణంగా మొక్కజొన్న, వరి,పత్తి,మిర్చి వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ రైతులను కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్ )రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని కాచనపల్లిలో గుండాల,అల్లపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పంట పండిస్తేనోటి దగ్గరకు వచ్చిన పంట మీ చాంగ్ తుఫాను కారణంగా నీటిపాలైందని, ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు మిర్చికి ఎకరాకు రూ 50వేలు , మొక్కజొన్న కు రూ 25000,వరికి రూ25000, పత్తికి రూ 50వేలు నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం గుండాల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ప్రదర్శనకు పంట నష్టపోయిన రైతులు వ్యక్తిగత దరఖాస్తులతో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, న్యూ డెమోక్రసీ నాయకులు అరేం నరేష్, పర్శక రవి, పూనం రంగయ్య,గడ్డం లాలయ్య, ఎస్.కె అజ్గర్, కొమరం సత్యనారాయణ, బచ్చల సారన్న,జరుపుల కిషన్,బత్తిని సత్యం, ఈసం మంగన్న, దుగ్గి రియాజ్, బానోతులాలు, బుక్య వెంకన్న, ఎనగంటి చిరంజీవి, ఎనగంటి లాజర్, బొమ్మెర వీరన్న, కల్తీ మల్లయ్య, మోకాళ్ళ బుచ్చయ్య, గోగ్గల శ్రీను, ఎల్లబోయిన ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం చిరస్థాయిగా నిలుస్తుంది





కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న మహాలక్ష్మి పథకం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ఆదివారం అయన ప్రారంభించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రారంభసభలో కూనంనేని మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సంధ్యమవుతుందని అన్నారు. పగ్గాలు చేపట్టిన రోజే మహాలక్ష్మి పథకం అమలు చేయడం అభినందనీయమని, మహిళల కస్టాలు గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకంలో భాగమైన రూ. 500కు వంట గ్యాస్ సీలిండర్ కొద్దిరోజుల్లోనే అమల్లోకి వస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకాని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిపేదవాడి గడపకు చేరేవిందంగా చొరవతీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఆర్డీవో శిరీష, కౌన్సిలర్ ధర్నారాజు, డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వర్లు, సునీత, కందుల భాస్కర్, వంగ వెంకట్, బొంకూరి పరమేష్, రత్నకుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళ ముందు కనిపించే దేవుడే డాక్టర్





**-రూ10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా పథకంని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )- ప్రభుత్వ ఆసుపత్రిలలో ఇటీవల తెలంగాణ నూతన ప్రభుత్వం ప్రారంభించిన రూ 10 లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఆదివారం ఆసుపత్రి ప్రాంగణంలో ఆసుపత్రి సూపరింటెంట్ దొర ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ సభలో కూనంనేని మాట్లాడుతూ రోగులకు ప్రత్యేకంగా కాలేదుట కనపడే వైద్యుడే దేవుడని అన్నారు. అనేక ప్రాంతాల నుండి రోగులు వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రికి వస్తుంటారని వారిని విసిగించుకోకుండా ఆసుపత్రి సిబ్బంది సరైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి మంచి పేరు ఉందని అనేక విజయాలను కూడా సాధించిందని తెలిపారు. గతంలో తాను ఆసుపత్రికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకున్నానని అన్నారు. ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు అంబులెన్స్ సౌకర్యం, కల్పించేందుకు, వైద్య సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తప్పకుండా అన్ని రకాల చర్యలను తీసుకొని ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారిని శిరీష, జిల్లా వైద్య ఆసుపత్రుల సూపర్ టెండెంట్, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, డిసిసిబి డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు , మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ,టిడిపి నాయకులు అనంతరాములు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రపక్షాల కార్యకర్తలు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిది

**-ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.**



భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్యం సహాయం రూ 10 లక్షల పథకాన్ని ఆదివారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేయూత పథకం కింద రాజీవ్ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని రూ5లక్షల నుండి రూ10లక్షలకు పెంచడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు ఇదొక వరం లాంటిదని డిసెంబర్ 9వ తేదీ నుండి ఈ పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సహాయము తెలంగాణ ప్రభుత్వము అందిస్తుందని ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం ఆర్డీవో మంగీలాలు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలకు వైద్య సాయం కింద రూ10 లక్షలు పెంచడం గొప్ప కార్యక్రమమని నిరుపేదలకు అందుబాటులో ఉంటుందని ఈ పథకాన్ని సద్విని చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- నేడు టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం1 గంటకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భూక్య రాధా అధ్యక్షతన నిర్వహించబడునని ఎంపీడీవో ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దీని ప్రతిని ప్రజా ప్రతినిధులకు, వివిధ శాఖ అధికారులకు అందజేసినట్లు తెలిపారు.

## విద్యుత్ తీగలను తాకుతున్న చెట్లు

**- స్తంభాలు ఎక్కాలంటే భయాందోళనలకు గురి అవుతున్న విద్యుత్ శాఖ సిబ్బంది**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని మెయిన్ రోడ్డు కు ఇరువైపులా మున్సిపల్ వారు పెంచిన చెట్లు విద్యుత్ తీగలను తాకుతున్నాయి. ఏదైనా ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభాల పక్కనే ఈ చెట్లను పెంచడం మూలంగా ఆ శాఖకు చెందిన లైన్మెన్లు, హెల్పర్లు స్తంభాలను ఎక్కాలు అంటే భయాందోళనలకు గురి అవుతున్నారు. అంతేకాకుండా ఈ చెట్లు చాలా ప్రమాదకరమైనవని ప్రజలు భావిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి సూచనలు లేకపోవడంతో మున్సిపల్ శాఖ వారు ఏమి చేయలేకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్నిచోట్ల ఈ చెట్లను నరికి వేసినట్లు కూడా తెలిసింది. ఈ విషయమై మున్సిపల్ చైర్మన్ ను అడగగా చెట్లు తొలగించమని ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఆయన అన్నారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు వేపుగా పెరిగిన చెట్ల పై భాగాలను కట్ చేస్తూనే ఉన్నారు. అయినా కూడా నెలరోజులనే అవి విపరీతంగా పెరగడం వ్యాపారస్తులకు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విషపూరిత చెట్లను నరికివేయాలని ప్రజలు కోరుతున్నారు.



# సింగరేణి కారుణ్య నియామకాల్లో అవినీతికి పాల్పడ్డారు



– మంద నరసింహారావు.

ఇల్లందుటౌన్,సూర్య (మేజర్న్యూస్) – కారుణ్య నియామకాల్లో రకరకాల రెట్లు పెట్టి కార్మికుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడ్డారని సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. ఆదివారం జెకెఓసి ఫిట్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ యూనియన్ అంటే కార్మికుల హక్కుల కోసం పోరాడాల్సింది పోయి అవినీతికి పాల్పడడం దారుణమన్నారు. రామగుండం రీజియన్ ఒక ఏరియాలో క్వాటర్లు కూల్చి టీబీజీకేఎస్ నేత భవనం కట్టారని అడ్డుకున్న అధికారిని బదిలీ చేయించారని అన్నారు. ఆర్ జీ,వన్ శ్రీరాంపూర్ లో డీజిల్ కుంభకోణాలు, కోయగూడెం, సత్తుపల్లి, జైపూర్ లో అనేక రకాల కుంభకోణాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. సింగరేణిలో 50 వేల క్వాటర్స్ ఉన్నాయని 39,000 మంది కార్మికులకు 32వేల కోటర్స్ ఇవ్వగా సుమారు 20 వేల కోటర్స్ అన్యాక్రాంతమవుతున్నాయని ఆరోపించారు. రెవెన్యూ, పోలీసు, అటవీ, తదితర అన్ని శాఖల అధికారులు ఉద్యోగులకు క్వార్టర్స్ ఇస్తున్నారని కనీసం కరెంట్ బిల్లు కూడా వారు కట్టడం లేదన్నారు. కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు చెందాల్సిన క్వార్టర్స్ ను ఇలా ధారథత్తం చేయటం సరికాదన్నారు. రిటైర్డ్ కార్మికులకే కోటర్స్ చెందాలన్నారు. సింగరేణి ఆధీనంలో 12 వేల ఎకరాల భూమి ఉందని సింగరేణి కార్మికులందరికీ 250 గజాల చొప్పున పంపిణీ చేయాలన్నారు.గెలిచిన ప్రభుత్వానికి చెందిన అనుబంధ సంఘం సింగరేణిలో గుర్తింపు సంఘం గా ఉంటే వారు కుంభకోణాలు కార్మికుల సమస్యలపై నోరు మెదపరని అన్నారు. టీబీజీకేస్ యూనియన్ నుండి ప్రస్తుత అధికార పార్టీ యూనియన్ ఐఎన్టీయూసీ లోకి నేతలు వలసలు మారినా సింగరేణి భవిష్యత్తు, జరుగుతున్న కుంభకోణాల్లో ఏ రకమైన మార్పు ఉండదన్నారు. చిత్తశుద్ధి గల సిఐటియును గెలిపించాలని సూర్యుని గుర్తు పై ఓటు వేయాలని కార్మికులను కోరారు.సభలో యూనియన్ రాష్ట్ర నాయకులు మాచర్ల గోపాల్, కృష్ణయ్య, కూకట్ల శంకర్,రేపాకుల శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి ఎండి అబ్బాస్, సిరాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులకు ఘన స్వాగతం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వెళ్తున్న ముగ్గురు మంత్రులకు ఆది వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక పట్టి నగర్, అంజనాపురం, మొరంపల్లి బంజర, లక్ష్మీపురం గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎంగా పదవి భాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా పినపాక నియోజకవర్గానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్రమం త్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లులకు బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీనగర్ వద్ద ఆదివారం నియోజకవర్గ నాయకులు పూలమాలలతో స్వాగతం పలికారు. పర్యాటనలో భాగంగా సారపాకలోని ఐటీసీ విశ్రాంతి భవనానికి చేరుకున్న రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే మంత్రులు పొంగులేటి, శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మోరంపల్లి బంజర్ ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ను సింగరేణి ఎన్నికలలో గెలిపించాలి

– టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకట్రావు.



ఇల్లందు టౌన్,,సూర్య (మేజర్ న్యూస్) – డిసెంబర్ 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ((టీబీజీకేఎస్) ను గెలిపించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక టీబీజేకేస్ కార్యాలయంలో సింగరేణి కార్మికుల సమావేశం ఇల్లందు ఏరియా వైస్ ప్రసిడెంట్ సుదర్శనం రంగనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ కార్మికులకు కోర్టులు వద్దన్నా కారుణ్య ఉద్యోగాలు ఇప్పించింది టీబీజీకేఎస్ అని, కార్మికులకు 61సం. సర్వీసు పెంచడం, ఉచిత కరెంట్, ఏ సి, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, లాభాలలో వాటా 32% శాతానికి పెంచడం లాంటి ఎన్నో హక్కులు సాధించి పెట్టామని, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ధర్నాలు, సమ్మె చేసిన కారణంగా టెండర్ దక్కినా బైటి వ్యక్తులు రాలేక పోతున్నారని, రాబోయే కాలంలో సింగరేణి మనుగడకు కార్మికుల హక్కుల రక్షణకు టీబీజీకేఎస్ లాంటి బలమైన సంఘాన్ని కార్మికులు గెలిపించాలని కోరారు. కార్యకర్తలంతా కార్మికుల మనోభావాలు తెలుసుకొని కలిసి కట్టుగా పనిచేసి టీబీజీకేఎస్ ు గెలిపించుకోవాలని కోరారు.

## మహానంది జాతీయ అవార్డు అందుకున్న పూసం రవి కుమారి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచల పట్టణానికి చెందిన మానవ హక్కుల సంఘం జిల్లా సెక్రెటరీ అయినటువంటి పూసం రవి కుమారి మహానంది జాతీయ అవార్డు అందుకున్నారు. హైదరాబాదు నగరంలో మల్కాజిగిరి లోని సాయి లింగ బ్లాంకెట్ హాల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ లో నిర్వహించిన మహానంది పురస్కార మహోత్సవ కార్యక్రమంలో రవి కుమారి కి సామాజిక సేవా రంగంలో ను, కళా రంగంలోనూ, విద్యారంగంలోనూ, విశిష్ట సేవలు అందించినందుకు గాను హైదరాబాద్ కు చెందిన ఏ ఎన్ ఎస్ 24 టెలివిజన్ ఎండి మానుకొండ నాగరాజు, డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, టీవీ సీఈవో అశోక్ కుమార్, రవీంద్ర ఆచార్యులు, వనపర్తి పద్మావతి వారి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ తో పాటు మహానంది వార్డు అందజేశారు. అనంతం రవి కుమారి మాట్లాడుతూ ఈ అవార్డు సర్టిఫికెట్ అందుకోవడంలో నాకు ఎంతో సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమములు చేయుటకు ముందుకు వస్తానని ఈ అవార్డు రావడం వల్ల తనకు ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మరెన్నో అవార్డులు రివార్డులు అందుకోవాలని ఆశిస్తున్నానాని ఆమె తెలిపారు.

## కోరం సమక్షంలోటీబీజేకేఎస్ నుండి ఐఎన్టీయూసీ లో చేరిన సింగరేణి కార్మికులు.



ఇల్లందుటౌన్,సూర్య (మేజర్న్యూస్) – కొత్తగూడెంలోని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంప్ ఆఫీస్లో కోరం కనకయ్య సమక్షంలో ఇల్లందు ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందుకు చెందిన సింగరేణి కార్మికులు జెకె ఓపెన్ క్యాస్ట్ నుండి తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘానికి రాజీనామా చేసి ఐఎన్టియుసి యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో శ్రీ బోల( కుమార్ సింగ్) ఈపీ ఆపరేటర్, బి చంద్రశేఖర్ ఈపి ఆపరేటర్, ప్రేమ్ కుమార్ఈపీ ఆపరేటర్, రమేష్ సింగ్ ఈపి ఆపరేటర్, సృజన్ ఈపి ఆపరేటర్, ఆనంద్ తీపి ఆపరేటర్,ఢిల్లీ శ్రీనివాస్ ఈపి ఆపరేటర్,రాజలింగం రిటైర్డ్ ఈపి ఆపరేటర్ లు వున్నారు.ఇల్లందు కార్మిక సోదరులందరికీ ఐఎన్టి యుసి యూనియన్ పిలుస్తోందని కదలి రమ్మంటున్నదని, ఇల్లందుఇల్లందును కాపాడుకుందామని ఐఎన్టియుసి గెలిపిద్దామని,ఇల్లందు డివిజన్లో సింగరేణి ఉన్నంతకాలం సింగరేణి కార్మికులు ఉండాలంటే గడియారం గుర్తుకు ఓటేద్దాం ఇల్లందును కాపాడుకుందామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం కార్మికులకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, లింగాల జగన్నాథం బొల్లసూర్యం, మడుగు సాంబమూర్తి, హరినాథ్,తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసిన పోలీస్ అధికారులు

టేకులపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే .కోరం కనకయ్యను టేకులపల్లి మండలంలోని కోయగూడెం వారి స్వగృహంలో ఆదివారం పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి, ఇల్లందు,టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఇంద్రసేనారెడ్డి ,టేకులపల్లి సబ్ ఇన్స్ స్పెక్టర్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు ఆధ్వరంలో ఎమ్మెల్యే కూనంనేని కి ఘాన సన్మానం



కొత్తగూడెంటౌన్, సూర్య (మానేజర్ న్యూస్) – నూతన శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి నియోగక వర్గానికి వచ్చినా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి పనికల సుదర్శన్, ఆర్టీసీ భాస్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు మహిళ నక్క సృజన, మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు దామర్ల మహేష్, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు సమ్మయ్య,రాయల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించి ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):ః సంపద సృష్టించి ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెల్లడించారు... ఆదివారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొట్టమొదటిసారి మంత్రుల హెూదాలో భద్రాచలం



శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు... భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తీర్థప్రసాదాలు అందజేశారు... అనంతర%శీ%, పాత్రికేయులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను ప్రజలు అంతం చేసి ఇందిరమ్మ రామరాజ్యం కు పట్టం కట్టెరని ప్రజా ప్రభుత్వ%శీ%లో ప్రతి వ్యవస్థ ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు.... ప్రజా అభివృద్ధి ప్రారంభమైందని ప్రజల ఆధర్య పడవద్దని రానున్న రోజుల్లో ప్రజల సుభిక్షంగా ఉంటారని తెలిపారు... సంపద సృష్టించి తెలంగాణ ప్రజలకు పంచడమే ప్రజా ప్రభుత్వం ప్రధానమైన ఏ జెండా అని పేర్కొన్నారు... ఎన్ని అధిక సవాలు వచ్చినా అధికమించి ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు... తమ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పదు ఎప్పుడు వెనుకకు తీసుకోబోదన్నారు.... మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే గ్యారెంటీ నెరవేర్చామని ఆరోగ్య తెలంగాణ ఉండాలని ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయలు పెంచుతూ రెండవ గ్యారెంటీ అమలు చేశాం.. మిగతా నాలుగు గ్యారెంటీలు కూడా వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు... దశబ్ద కాలం తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపదను దొరల పాలన లో దోపిడీ కి గురైందన్నారు... ప్రజలు ఇష్టపడిన రామ రాజ్యములో మనమందరము ఉన్నామని అందరికీ సమానమైన న్యాయం జరుగుతుందని తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఐ అండ్ పి ఆర్ జిల్లా అధికారి శీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసే ఏఐటీయూసీ నే గెలిపించండి

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** – నిరంతరం కార్మికుల హక్కుల రక్షణ సింగరేణి సంస్థ పరిరక్షణ చేసే ఏఐటీయూసీ నే గెలిపించాలని సింగరేణి కాలరీస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆద్వర్యంలో స్థానిక జేకేఓసి లో ఆదివారం ఉదయం షిఫ్ట్ మీటింగులో వారు మాట్లాడుతూ డిసెంబర్ 27 జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గతంలో సింగరేణి కార్మికుల కోసం ఏఐటియుసి చేసిన కృషిని,సేవలను గుర్తుంచుకొని సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సర్కార్ సంఘం ఐనటువంటి టిబిజికేఎస్ మాయమాటలు నమ్మి సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిపిస్తే, గెలిచిన సర్కార్ సంఘం కేవలం పైరవిలకు మాత్రమే పరిమితం అయ్యిందని వారు అన్నారు. ఏనాడు కార్మికుల సమస్యల గురించి పట్టించుకోలేదని, అంతే కాకుండా సర్కార్ సంఘం విధానాల వలన సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి నేడు సంస్థ



భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వంకి సంబందించిన, అనుబంధ సంఘం ఐఎన్ టి యుసి కూడా అదే బాటలో నడిచి సింగరేణి సంస్థని నష్టం చేసి దివాల చేయాలని చూస్తుందన్నారు. ఏఐటీయూసీ యూనియన్ ని భారీ మెజారిటీ తో గెలిపించుకుని మన హక్కుల సాధన, హక్కుల రక్షణ సింగరేణి సంస్థ ని కాపాడుకోగలరని వారు మనవి చేశారు. . కార్మికులు గ్రహించి పోరాడే సంఘం ఎఐటియుసి నక్షత్రం గుర్తుపై ఓటువేసి గేలిపించాలని వారు కార్మికుల కు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్ గాలీబ్ సాహెబ్, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులొత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శి సంజీవచారి,హూసేన్, బొల్లేద్దుల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, తిరుమల రావు, నారాయణ, జగదీష్, సత్యనారాయణ, వళి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడే సీఐటీయూ ను గెలిపించండి

**-మందా నర్సింహారావు**



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను ఈసారి ఎన్నికల్లో గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం కోయగూడెం ఓసిలో అబ్బాస్ అధ్యక్షతన జరిగిన ఫిట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. జెబిసిసిఐ నిర్ణయాలు సింగరేణిలో అమలు చేయుటకు కృషి చేశామన్నారు. మిగతా సంఘాలు వారి ప్రయోజనాలు తప్ప, కార్మికుల ప్రయోజనాల కోసం పట్టించుకోవడం లేదన్నారు. అలాంటి సంఘాలకు ఓట్లు వేయవద్దని అన్నారు.సింగరేణి సంస్థ కి చెందిన భూములు,క్వారటర్లు కార్మికుల సొంతింటి కలను సాకారం చేయడానికి ఉపయోగించాలని కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2200కోట్ల రూపాయలు సింగరేణి డబ్బులు వాడుకుందని, ఆ డబ్బు తిరిగి సింగరేణి సంస్థ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘాల పేరుతో పైరవీలు చేస్తూ డబ్బు దండుకుంటున్నారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించే విధంగా, ఆసుపత్రులలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్పోరేట్ ఆసుపత్రుల చేతిలో కార్మికులు బలి అవుతున్నారన్నారు.నూతన బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ఆపాలని, సింగరేణి సంస్థ కే ఇవ్వాలని డిమాండ్ చేశారు.బొగ్గు వెలికితీసే పనులు ప్రైవేటు కంపెనీలకు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఏ నబి, ఎండీ అబ్బాస్,కె.క్రిష్ణారెడ్డి, తాళ్లూరి క్రిష్ణ గుగులోత్ చందర్, ఈసం నర్సింహారావు,కుంజ రమేష్, పూనెం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తొలి ప్రాదాన్యత ఇవ్వాలి

**–సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు**

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి సిఐటియూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్నిటి అభినంధనలు తెలియజేసింది. నియతృత్వ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెద్దెదించటంలో రాష్ట్రంలోని కార్మికులు,స్కీమ్ వర్కర్లు,ఉద్యోగులు కీలమైన పాత్ర పోషించారని సిఐటియూ పెర్కొన్నది. నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన మంత్రి వర్గం రాష్ట్రంలో కార్మికులు,స్కీమ్ మర్కర్లు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి .మధు విజ్ఞప్తి చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమబోర్డు ఏర్పాటు,స్కీమ్ వర్కర్ల వేనాలపెంపు ,ఉద్యోగ భద్రత,పంచాయితీ కార్మికుల మల్టిపర్పస్ విధానం రద్దు,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు సహా అనేక రంగాల కార్మికులకు నెలలతరబడి వేతనాలు బకాయి వున్నాయి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు.గిరిజన హాస్టల్ ఔట్ సోర్సింగ్,డైలివేజ్ కార్మికుల వేతనాలు చెల్లించాలి వారిని పర్మినెంట్ చేయాలని కోరారు.షెడ్యూల్డు పరిశ్రమల కనిసవేతనాల జిఓను సవరించి కొత్త జిఓలు విడుదల చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం పై కార్మికులు ఉద్యోగులు పెట్టుకున్న నమ్మకాన్ని నెలబెట్టాలని కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేయాలని కోరారు.ఈ సమావేశానికి సిఐటియూ జిల్లా అద్యక్షులు కె.బ్రహ్మాచారి అద్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ , నాయకులు నభి,సత్య రేణుక,నర్సింహారావు, పాయం రాధాకుమారి, నిమ్మల మధు, సుల్తానా, రేష్మా, కృష్ణా, పెద్ధా, సుశీల, కృష్ణవేణి, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీ

**- తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి**

**- మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర ఛైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

పార్లమెంటు లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి, మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర ఛైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. 18, 19 తేదీల్లో ఢిల్లీలోజంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మాదిగ సోదరులు భారీగా తరలి రావాలని కోరారు. ఎస్సిల రిజర్వేషన్‌ను 20 శాతానికి పెంచాలని, అందులో మాదిగలకు 12 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కమ్యూనిటీగా ఉన్న మాదిగ కులానికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షుడు నెమలి కిషోర్, ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్, నాయకులు నామవరపు ఈశ్వర్, సిద్దాల తిరుమలరావు, నీరుడు గోపాలకృష్ణ, బొల్లం కళ్యాణ్, మనోహర్, రాజా, అంబేద్కర్, కొమ్ము విజేత తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మపుడి గ్రామంలో కార్తీకదీపం కోటి దీపోత్సవం విజయవంతం



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 10 రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో ఘనంగా కార్తీకదీపం కోటి దీపోత్సవం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో చిమ్మపుడి గ్రామ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సామాజిక సేవ సమరత వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి విశిష్టత అతిథిగా శ్రీశ్రీశ్రీ ప్రాణవానంద భారతి స్వాములవారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని స్వాములవారు ప్రవచనాలు చెప్పారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ శ్రీ అప్పల ప్రసాద్ పాల్గొని కార్తీక దీపం దీపోత్సవం విశిష్టతపై వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు నాయకులు మండల నలుమూలల నుండి మహిళలు కార్తీక దీపం దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వానికి

**- ఖమ్మం జిల్లా ముగ్గుర మంత్రులకు అభినందనలు**

**-గుమ్మడి కనకరాజు యూనిటీ ఆఫ్ మాల, -ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 10 ఖమ్మం నగరం తెలంగాణలో ఏర్పడ్డ నూతన కాంగ్రెస్ గవర్నమెంట్ నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఒక ప్రకటన కోరారు 9వ తేదీన అమలు చేసినటువంటి ఉచిత బస్ సర్వీస్ ను ఆర్థికపరమైన ప్రాతిపాదికన ఉంటే బాగుంటుందని తెలియజేసినారు 50,000 నుండి లక్ష రూపాయలు ప్రభుత్వ కొలువులు ఉద్యోగ జీతం తీసుకుంటున్నటువంటీ ఉద్యోగస్తులకు ఉచిత బస్ సర్వీస్ అవసరం ఉండకపోవచ్చు అని అభిప్రాయపడ్డారు అలాగే గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటే లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటుందని దానికి సంబంధించిన డిజిటల్ ఐడి కార్డులు ఇస్తామని చెప్పారు ఆస్కీం కూడా తక్షణమే అమలు చేయాలని గుమ్మడి కనకరాజు డిమాండ్ చేశారు పార్టీ కోసం బూత్ లెవెల్ కన్వీనర్లగా పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు గెలిచిన ప్రజాప్రతినిధులు వారిని గుర్తించాలని వారికి కావలసిన సదుపాయాలు అవసరాలు నేరుగా మంత్రివర్యులకు కలిసి చెప్పుకునే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా యూనిట్ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు పేర్కొన్నారు నాడు కష్టపడ్డ వారికంటే నేడు పార్టీలో చేరేవారే ప్రజా ప్రతినిధులకు కంటికి రెప్పలా ఉంటారని అన్నారు ఈ విషయాలు గుర్తించి కార్యకర్తల మనోబావాలను కాపాడాలని పేర్కొన్నారు.

# వివిధ గ్రామాలలో వైభోపేతంగా వనసమారాధన





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వనసమారాధాన కార్యక్రమం వైభోపేతంగా నిర్వహించారు. బైరవునిపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమం ను చేపట్టారు.మహిళలు బోనాలు ఎత్తుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు. ఉసిరి చెట్టు కు పూజలు చేశారు. యువత, చిన్నారులు నృత్యాలు,ఆటా, పాటలతో సందడి చేశారు. సంఘం అంతా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బౌద్ధక్షేత్రం,నాచేపల్లి, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం గ్రామాలలో వనసమారాధన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తాం...తమ్మినేని

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సిపిఎం ఖమ్మం రూరల్ మండల నాయకుల సమావేశం యామిని ఉపేందర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులకు గెలుపోటములు సహజమేనని, ప్రజా సమస్యల పరిష్కరం కోసం పోరాటాలే తమ లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో కూడా వర్గ పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. పోరాటాల ద్వారానే పార్టీ బలం పెంచుకుంటామని తెలిపారు. పార్టీ బలం తగ్గలేదని ప్రజా మద్దతు మాత్రమే తగ్గిందని తెలిపారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై తిరుగులేని పోరాటం చేసేందుకు కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిర్మాణం ఆధారంగా శాఖలు,మండల కమిటీలు,జిల్లా కమిటీలు,రాష్ట్ర కమిటీ వరకు ప్రతిష్టంగా ఉన్నట్లు తెలిపారు. విషమ పరిస్థితులల్లో కమ్యూనిస్టు కార్యకర్తలు ఎంతో నిబద్ధతతో పని చేశారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కాలమంతా ఉద్యమాల కాలమని కార్యకర్తలు, నాయకులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్,మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ




సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య,తోట పెద్ద వెంకటరెడ్డి, పెరుమళ్ళపల్లి మోహన్ రావు,నందిగామ కృష్ణ, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు,పొన్నం వెంకటరమణ, కారుమంచి గురవయ్య, కూచిపూడి మధు,ధనియాకుల రామయ్య,తాటికొండ శ్రీనివాసరావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు,గద్దల జనార్ధన్,సిలువేరు బాబు,భూక్య నాగేశ్వరరావు,ఏటుకూరి ప్రసాద్ రావు,యర్రా నరసింహారావు,రంజాన్ ,పాము ఉపేందర్, అర్వపల్లి శ్రీనివాస్, వరగాని మోహన్ రావు,పెంట్యాల నాగేశ్వరరావు,దొడ్డ వెంకటప్పయ్య,లాల్ బాబు,పాపిట్ల సత్యనారాయణ,కృష్ణ రెడ్డి,వర కుమార్,సోమరాజు, ఉపేందర్,సీతారాం రెడ్డి,నాగయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-ఏఐటియుసి ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్**




**సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 10 ఖమ్మం నగరం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ లో ఎ.నరేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా నాయకులు పిట్టల మల్లయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం మన సమస్యలపై సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు గతంలో సమ్మె చేస్తున్న మన శిబిరం దగ్గరకు విచ్చేసిన బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనకు మన ప్రభుత్వం రాగానే మీరు అడిగే న్యాయమైనా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కావున మంత్రులను కలిసి మన సమస్యలు వాళ్లకు వివరించి మన డిమాండ్ పరిష్కరించాలని కోరడం జరుగుతుంది కావున జిల్లాలోని అందరూ సమిష్టిగా పోరాడి మన హక్కులు సాధించుకోవాలని కోరుచున్నాను ఈ సమావేశంలో జాల రామయ్య,కృష్ణారెడ్డి, మహేష్,రాందాస్,మంగీలాల్, రాజగోపాల్ రాజగోపాల్,నాగేశ్వరరావు నాగేశ్వరరావు,కృష్ణ గారుపాల్గొన్నారు.

# చదువుల తల్లికి చేయూత

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-**

అధైర్య పడకండి..అండగా మేమున్నాం అంటూ ఎంతోమంది అభాగ్యులకు ఆసరాగా నిలుస్తున్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు.వివరాల్లోకెళ్తే నిరుపేద కుటుంబానికి చెందిన తేజస్విని అనే విద్యార్థిని ఖమ్మంలోని గాయత్రి కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది.వ్యవసాయ కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగించే తేజస్విని తల్లిదండ్రులు కాలేజీ ఫీజు చెల్లించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తలపురెడ్డి కృష్ణారెడ్డి,క్లబ్ సభ్యులు, ఆస్ట్రేలియాలో నివసిస్తున్న చెన్నా చరణ్ సహకారంతో కాలేజీ ఫీజు నిమిత్తం 16 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు ఆదివారం కాలేజీ ప్రాంగణం లో తేజస్వినికి అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కులమత బేదాలకు తావు లేకుండా,పేద ధనిక అనే వ్యత్యాసం లేకుండా సమాజంలో తల ఎత్తుకొని జీవించేలా చేసేది విద్య మాత్రమేనని అని ఆయన అన్నారు.విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఆయన సూచించారు.20 సంవత్సరాలు ఇష్టపడి చదివితే మిగిలిన 60 సంవత్సరాలు సుఖంగా జీవించ



వచ్చునని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట లయన్స్ క్లబ్ కార్యదర్శి వేముల హనుమంతరావు,జోన్ చైర్మన్ డిపిసి రావు,కల్వకుంట్ల గోపాల్ సభ్యులు మేక దుర్గా నాగేశ్వరరావు,అవోప కృష్ణమూర్తి,కొంకిమల్ల విశ్వేశ్వరరావు, సుబ్బారావు ప్రిన్సిపల్ సునీల్ కుమార్ ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

## - ఏర్పాటు చేసిన నాగళ్ల రమేష్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



అయ్యప్ప స్వాములకు చౌదరి హెూటల్ యజమాని నాగళ్ళ రమేష్ బిక్షను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలం లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్ద గల చౌదరి హెూటల్ యజమాని దంపతులు నాగళ్ల రమేష్, సూర్య కుమారి దంపతులు వారి కుమారుడు చిరంజీవి హర్షవర్ధన్, అమ్మ కమల లు సుమారు 50 మంది పైగా మాల దారణ స్వాములకు ప్రతి సంవత్సరం బిక్షను ఏర్పాటు చేస్తుంటారు. దానిని కొనసాగింపుగా ఆదివారం అయ్యప్ప స్వాములు, సాయి బాబాలు, భవానీలు, శివమాల స్వాములు, గోవింద మాల స్వాములకు భిక్షను అందించి స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేముల సాంబశివరావు, ముక్కెర గోపాలరెడ్డి సాయి, గోదా శ్రీనివాసరావు సాయి, సుబ్రహ్మణ్యం,నాగుల నాగేశ్వరరావు స్వామి, మోదుగమూడి మాధవరావు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్ శాఖ దాడులు



**కల్లూరు డిసెంబర్10 (సూర్య న్యూస్):** సత్తుపల్లి అబ్కారీ సిఐ రాజశేఖర్ రావు ఆదేశాల మేరకు అబ్కారీ ఎస్సై యం. వెంకటేష్ ఆధ్వర్యంలో మం డల పరిధిలో బతులపల్లి, కొత్త బొడిమల్లే , వచ్యనాయక్ తండా హనుమ తండా గ్రా మాలలో రైడ్స్ నిర్వహించ గా హనుమా తండా గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్న భద్రుపై కేసు నమోదు చేయటం జరిగింది. గుడుంబా తయారు చేస్తున్న వారి పై కేసులు నమోదు చేసి కల్లూరుతహసీల్దార్ ముందు ప్రవేశపెట్టి బైండ్ ఓవర్ నమోదు చేస్తామని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో అబ్కారీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# విద్యా సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందుకున్న పంజాల ఐలయ్య

**ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్ )**



ఖమ్మం రూరల్ మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు తెలుగు వెలుగు సాహితీ వేదిక విశిష్ట విద్యా సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఆదివారంవిజయవాడ బాలోత్సవ్ భవన్లో జరిగిన జాతీయ సాంస్కృతిక సాహిత్య నృత్య సమ్మేళనం- 2023 లో పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది.ముఖ్య అతిథులు చందు సాంబశివరావు పూర్వ నాసా శాస్త్రవేత్త, ఐ.పి.ఎస్ ఎం.డి., ఎ.పి. 'విశ్వ కళా విరాట్' ద్వారకా తిరుమల్ రావు ,ఆచార్య బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతికృష్ణ ప్రత్యేక అతిథులు పూర్వ ఐ.ఎ.ఎస్. అధికారి బ్రహ్మశ్రీ మానేపల్లి సుబ్రమణ్యం ప్రపంచ ప్రఖ్యాత నృత్య దర్శకురాలు డాక్టర్ వెంపటి శ్రావణి వారి చేతుల మీదుగా ఐలయ్య జాతీయ పురస్కారం అందుకున్నారు. వీరికి అవార్డుతో పాటుగా మెమొంటో ప్రశంస పత్రం మెడల్స్ తో ఘనంగా సత్కరించారుఈ సభకు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ కన్వీనర్ నంగిశెట్టి రమేష్ , అధ్యక్షత వహించగా తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ తులసి ఆంజనేయులు చైర్మన్ గాంధీ ఛారిటబుల్ ఆర్.ఆర్. గాంధీ నాగరాజన్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రుల రాకకోసం ఎదురుచూస్తున్న నాయకులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జిల్లా కి వస్తున్న ముగ్గురు మంత్రుల రాక కోసం జిల్లా బోడర్ నాయకనగూడెం వద్దకు జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి తో కలిసి చేరుకున్నరు. వైరా నియోజకవర్గ నాయకులు ఎదురు చూశారు. తొలిసారిగా హైదరాబాద్ నుండి ఖమ్మం జిల్లాకు వస్తున్న డిప్యూటీ సి ఎం బట్టివిక్రమార్క,రెవిన్యూ,హౌసింగ్ సమాచారశాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరావు కి ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి పాలేరు,కూసుమంచి, తల్లం పాడు మీదగా ఖమ్మం వరకు బైక్ ర్యాలీతో ఖమ్మం చేరుకున్నారు .కార్యకర్తలు రోడ్ల వెంట బారులు తీరి జై జై లు కొడుతూ పూల వర్షం కురిపించారు.కొణిజర్ల మండలంలోని పాల్గొన్న నాయకులు ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీను,గాలిబ్ పాషా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా.రోశయ్య,తూము. అప్పారావు,రామారావు, నల్లమోతు. లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఏన్కూరులో వివాహిత మృతి

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్):**

వివాహిత మృతి చెందిన సంఘటన ఏన్కూరు లో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఏన్కూరు కు చెందిన రాజేశ్వరి(22) అనే మహిళ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో శనివారం సాయంత్రం ఆమెను కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చిన తర్వాత ఆదివారం ఉదయం భర్త రాంబాబు ఫిర్యాదు మేరకు ఎస్సై బాధావతి రవి సంఘటన స్థానానికి వెళ్లి పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఎస్ఐ రవి తెలిపారు.

# బైక్ డీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు దాటుతుండుగా...ద్విచక్ర వాహనం డీకొని ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన వంగూరి దుర్గయ్య అనే వ్యక్తి మండల కేంద్రంలో ఓ వైన్స్ షాపు వద్ద నైట్ వాచ్మెన్ గా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగా నే విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చే సందర్భంలో రోడ్డు దాటుతున్నాడు.ఈ క్రమంలో ఓ యువకుడు బైక్ తో డీకొట్టాడు. దీంతో రోడ్డు పై పడటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించి,మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.బాధితుడు కుటుంబ సభ్యులు స్థానిక పోలీసే స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# ఘనంగా కార్తీక వన సమరాధన మహెూత్సవం



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చకులు ఆదివారం ముదిగొండ గ్రామం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ధూప దీప నివేదన అర్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయ వంతం చేశారు.కార్తీక దామోదర పూజ పమ్మి రవి బృందం చే నిర్వహించ బడిన సంగీత విభావరి అందరినీ అలరించింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ,ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు కోశాధికారి, కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద్ శర్మ ,ఉపాధ్యక్షులు రొంపి చర్ల కిషోర్ ఆచార్యులు, ముడుంబ చక్ర చార్యులు గ్రామ పురోహితులు లక్ష్మి నరసింహ స్వామి, దేవాలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు, నరసింహ చార్యులు, బొర్రా వాసుదేవ చార్యులు, రాజశేఖర్ శర్మ , వివిధ మండల అర్చకులు పాల్గొని విజయ వంతం చేశారు.

# అప్మెల్ ను సింగరేణికి తరలించాలి



**-వర్క్ షాప్‌లను బలోపేతం చేయాలి**
**-ఏబి కేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెంలోని సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, బిఎంఎస్ ఆధ్వర్యంలో కార్పొరేట్ ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబి కేఎంఎస్ కార్యదర్శి, మెంబర్ జెబిసిసిఐ, సిపిఆర్ఎం ఎస్ఎన్ఈ పి.మాధవ నాయక్ పాల్గొన్ని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా బొగ్గు గనులకు అనుసంధానంగా ఉన్న ఉత్పత్తి , మెయింటెనెన్స్ చేయుచున్న వర్క్ షాప్స్ లు నానాటికి బలహీనపడుతున్నాయన్నారు. సరైన పనులు లేక యంత్రాలన్ని పడావు పడుతున్నాయని, అందువల్ల తెలంగాణలోని సింగరేణి ప్రాంత యువకులకు, నైపుణ్యం గల కార్మికులకు, ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయన్నారు. వందల సంఖ్యలో కార్మికులతో కళకళలాడే సింగరేణి వర్క్ షాప్‌లు రోజు రోజుకు నిర్వీర్యమైపోతున్నాయని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు , ముఖ్యంగా వర్క్ షాప్ కార్మికులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. కానీ స్వరాష్ట్ర పాలనలో వర్క్ షాప్ లను ధ్వంసం చేయటము విచారకరమని ఆవేదన వ్యక్తం చేసారు. కావున సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా కళ్లు తెరిచి వర్క్ షాప్ లను పరిపుష్టం గావించాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయలు యంత్రాల పరికరాలను సేఫ్టీ పరికరాలను కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ వర్క్ షాప్‌లో తయారు చేయకుండా వాటిని కొండపల్లిలో అప్మెల్ కు ఆర్డర్ ఇచ్చి సంస్థ పై ఆర్థిక భారాన్ని పెంచుతూ ఉద్యోగస్తులను తగ్గిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తయారైన పరికారాలపై అదనపు టాక్సు చెల్లించడమే కాక నాణ్యత లోపాలతో సింగరేణి అనేక సందర్భాలలో ఇబ్బంది పడుతున్నదని, ఎన్నో అవకాశాలు తగినంత పెట్టుబడి, ముడి సరుకు మానవ వనరులు పర్యవేక్షణ, సాంకేతిక సహకారము పుష్కలంగా ఉన్న, సింగరేణినీ కాదని ఆప్మెల్ పైనే ఆర్డర్ ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. వర్క్ షాప్ లో బలోపేతం కావాలంటే కార్మిక హక్కులకై సంస్థ పరిరక్షణకై నిరంతరం పోరాడుతున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కాగడ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో బిఎంఎస్ ను గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లట్టి జగన్మోహన్, మాజీ జెబిసిసిఐ సభ్యులు, ఊట్ల గణేష్, కార్పొరేట్ కార్యదర్శి, టి. నరేంద్ర బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగెం చందర్, కేంద్ర కార్యవర్గ సభ్యులు, బి. రాంసింగ్ హెడ్ ఆఫీసు ఇంచార్జీ, మోహన్ హెడ్ ఆఫీసు పిట్ సెక్రెటరీ, వీరయ్య సెంట్రల్ వర్క్ షాప్ హిట్ సెక్రటరీ వీర కుమార్, బిఎంఎస్ సీనియర్ నాయకులు అల్లి ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రలకు స్వాగతం పలికిన కలెక్టర్





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** - రాస్త్రారా మంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటించిన రాష్ట్ర మంత్రలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పూలబొకేతో స్వాగతం పలికారు. అదేవిధంగా సారపాకలోని ఐటిసి విశ్రాంతి భవనానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పోలీసుల వందనాన్ని స్వీకరించారు. ఐటిసి విశ్రాంతి భవనానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

**-యాదగిరి సత్తయ్య**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్‌న్యూస్)- సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ కాంట్రాక్ట్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. అఖిల భారతీయ కధాన్ మజ్దూర్ సంఘ్ 108వ జాతీయ కార్యవర్గ సమావేశం నాగపూర్ లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సత్తయ్య మాట్లాడుతూ బొగ్గు గనులలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించాలని, సిఎంపిఎఫ్ , పెన్షన్,ఈఎస్ఐ , సెలవులు, గ్రాట్యుటీ, పర్మనెంట్ కార్మికులకు కల్పించు అన్ని సౌకర్యములు కల్పించాలని అఖిల భారతీయ కధాన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సమావేశం తీర్మానించిందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులందరూ 2024, 8,9,10 జనవరి తారీకులలో అన్ని గనుల పైన గేటు మీటింగులు జరపాలని జనవరి 12వ తారీఖున అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చినారు. ఈ సమావేశంలో సింగరేణి నుండి టి.స్.పవన్ కుమార్ ప్రధాన కార్యదర్శి,మండ రమకాంత్, పులి రాజారెడ్డి, ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా సత్తయ్య

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యలపై చర్చించే అత్యంత ప్రాధాన్యత కలిగిన వేదికైనా స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్యను నామినేట్ చేసినట్లు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి గోదావరిఖని పట్టణంలో సి.ఇ.ఆ.ర్ క్లబ్, ఆర్‌జిఐ లో జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ సన్నాక సమావేశంలో ప్రకటించారు. సింగరేణి చరిత్రలో స్టాండేషన్ కమిటీలో ఇప్పటివరకు అవకాశం లేదని సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య మాత్రమే ఉన్నారని సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం కొరకు ఉపయోగించుకోవాలని కార్మిక ప్రతినిధులకు తెలియజేసారు.సింగరేణి నుండి అత్యధిక ప్రాధాన్యత కల్పించి స్టాండేషన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు ఎస్సిఎంకేఎస్, బిఎంఎస్ యాదగిరి సత్తయ్యను నియమించడం పట్ల సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కమిటీ తరపున కొత్త కాపు లక్ష్మారెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు.

## గ్రౌండ్‌లో ఆధునికరణ పనులను పరిశీలించిన టిబిజికేయస్ వైస్ ప్రెసిడెంట్



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )- కోతగిడెం ఏరియాలో రుద్రంపూర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ (పాల లచ్చుమ్మ) గ్రౌండ్ లో ఆధునికరణ పనులను టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆదివారం పరిశీలించారు. గతంలో జి.ఎం తో చర్చలు జరిపి, గ్రౌండ్ ఆధునీకరణ కొరకు టీబిజికేయస్ యూనియన్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం ద్వారా ఆధునీకరణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మెయిన్ ఎంట్రెన్స్ గేట్ త్వరగా ఏర్పాటు చేయాలని, అలాగే లైటింగ్ టవర్స్, ఈ మధ్య వర్షాలు పడడం వల్ల వాల్స్ దెబ్బతిన్నవి వాటికి సరైన గ్రౌటింగ్ పనులు అలాగే మట్టి లెవలింగ్ పనులు త్వరగా పూర్తి చేయించి ఇవ్వవలన్నారు. ఈ కార్యక్రమంలోహనోక్ రాజ్, గోపాల్, దిల్దార్ ఖాన్, లక్ష్మణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.